దాచేపల్లి నడికుడి గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పొలం పిలుస్తుంది అనే ప్రోగ్రామ్ నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి :డి.పాప కుమారి: | 1

దాచేపల్లి నడికుడి గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పొలం పిలుస్తుంది అనే ప్రోగ్రామ్ నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి :డి.పాప కుమారి: | 2

నారద వర్తమాన సమాచారందాచేపల్లి నడికుడి గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పొలం పిలుస్తుంది అనే ప్రోగ్రామ్ నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి డి పాప కుమారిఈ ప్రోగ్రాం లో మండల వ్యవసాయ అధికారి డి పాప కుమారి దాచేపల్లి వారు మాట్లాడుతూరసాయన ఎరువులు తగ్గించండి, జీవన ఎరువులు, పచ్చి రొట్టె ఎరువులు వాడమని, భూసార పరీక్ష చేయించుకొని సాయిల్ హెల్త్ కార్డ్ ఆధారంగా ఎరువుల మోతాదును నిర్ణయించిన మోతాదులను వాడవలసిందిగా కోరారు.
రైతులు ఎరువుల వాడకాన్ని కొంచెం తగ్గించి జీవన ఎరువులు అయినా అజిటోబాక్టర్, మైకోరైజా, సూడోమోనాస్ మొదలగునవి ఉపయోగించి, అదేవిధంగా పచ్చిరొట్టె ఎరువులు అయినా జనుము, జీలుగ, పిల్లి పెసర వాడకం వలన భూసారం పెంచవచ్చు అని చెప్పారు. ప్రత్తి, కంది మరియు వరి పంటలలో పాటించవలసిన యాజమాన్య పద్ధతులను వివరించారు.
తప్పకుండా రైతులు విత్తే ముందు విత్తన శుద్ధి చేసుకోవాలని సూచించారు. కొద్దికొద్దిగా ఎరువులను తగ్గిస్తూ ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని కోరారు.అదేవిధంగా పత్తి పంటలో రసం పీల్చు పురుగులను గుర్తించడం జరిగిందని రసం పీల్చు పురుగుల నివారణకు పచ్చదోమకు ఎసిఫేట్, పేను బంకకు ఇమిడాక్లోప్రిడ్, తామర పురుగులకు ఫిప్రోనిల్, తెల్ల

దాచేపల్లి నడికుడి గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పొలం పిలుస్తుంది అనే ప్రోగ్రామ్ నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి :డి.పాప కుమారి: | 3

దోమకు ప్రోఫినోపాస్ వినియోగించుకొని రసం పీల్చు పురుగుల భారీ నుండి పంటను రక్షించుకోవాలని తెలియజేశారు.అదేవిధంగా ఈక్రాప్ బుకింగ్ పంట నమోదు చివరి దశకు వచ్చింది కావున రైతులందరూ ఈ పంట నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ క్రాప్ బుకింగ్ ద్వారా రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, సున్నా వడ్డీ పంట రుణాలు, క్రాప్ ఇన్సూరెన్స్, పంట విక్రయం మొదలగు ప్రయోజనములు ఉన్నవని వివరించారు.ఈ ప్రోగ్రామ్ లో వ్యవసాయ, పశుసంవర్ధక, ప్రకృతి వ్యవసాయ, మార్కెటింగ్, రైతు సేవా కేంద్రాలలోని
VAA/VHA లు, ఆ గ్రామాలలోని రైతులు పాల్గొన్నారు.